నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం సెప్టెంబర్ 12, 2024 www.navatelangana.com

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషెంట్ కేర్ సెక్యూరిటీ శానిటేషన్ కార్మికుల పెండింగ్లో ఉన్న ఆరు నెలల జీతాన్ని వెంటనే చెల్లించాలి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాగి కృష్ణయ్య, జడ్చర్ల ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు భాగంగా బుధవారం జడ్చర్ల ఏరియా ఆస్పత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి ఆస్పత్రి ఆఎంఓ హరి నాథ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సంఘం అధ్యక్షులు నర్సింలు, వినయ్, రషీద్ , విష్ణు , లక్ష్మీదేవి, విజయలక్ష్మి , అలివేలు, మణెమ్మ , నరసమ్మ , బాల్నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొదల్లో పసిబిడ్డ లభ్యం





నవతెలంగాణ - బాలానగర్

సంతానం లేక ఎంతోమంది దంపతులు బాధపడుతున్న ఈ రోజుల్లో కనికరం, మానవత్వం లేకుండా అప్పుడే పుట్టిన పసిబిడ్డను వదిలేసిన సం ఘటన బుధవారం దేవరకద్ర మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే దేవరకద్ర మండలం, డోకూరు గ్రామ స్టేజి దగ్గర ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసిపాపను పొదల్లో వదిలేసి వెళ్లారు. దేవరకద్ర ప్రా థమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నరేందర్ రెడ్డి తన సొంత గ్రామా నికి వెళుతుండగా చీమలు పట్టి ఏడుస్తున్న పసిపాపను చూసి వెంబడే పోలీ సులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి దేవరకద్ర ఎస్ఐ నాగన్న , అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి చేరుకొని ఆ శిశువును ఆసు పత్రికి తర లించి వైద్యం అందించారు.అనంతరం ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు..

విషజ్వరాలకు నిలయం నల్లమల

- అంతు చిక్కని వ్యాధులతో చెంచుల విలవిల
- అధిక వర్షాలతో మంచం పడుతున్న ఉమ్మడి జిల్లా చేయూత ఇవ్వని పాలకులు
- మొహం చాటేస్తున్న స్వచ్ఛంద సంస్థ
- చెంచులకు తప్పని కష్టాలు







నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎండాకాలం చలికాలం వర్షాకాలం కాలం ఏదైనా ఏజెన్సీ ప్రాంత చెంచులు గిరిజనేతరులు చిగురుటాకుల వణికిపోతున్నారు. నెల రోజులుగా కురుస్తున్న .భారీ రోగమేదైనా వర్షాలకు విష జ్వరాలకు చెంచులు మంచం పడుతున్నారు. అధికారులు చెంచుల ఆరోగ్యం కాపాడడానికి తీసుకోవలసిన కనీస జాగ్రత్తల విషయమై చేతు లెత్తేశారు. గతంలో స్వచ్ఛంద సంస్థలు లోతట్టు ప్రాంతాల ప్రజలు గిరిజన చెంచు ప్రజలను ఆదుకోవడానికి ముందుకు వచ్చేవారు. అధిక వర్షాలతో నల్లమల ఏజెన్సీ తో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విష జ్వరాలు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల నియంత్రణ చేతులు చేపట్టాలని పలు రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన నల్లమల ప్రాంతం విషజ్వరాలకు నిలయంగా మారింది. దట్టమైన నల్లమల ఏజెన్సీ ప్రాంతంలో అంతు చిక్కని వ్యాధులు వస్తున్నాయి. ఇక్కడ కూరమైన జంతు వులతో పాటు అతి భయంకరమైన దోమలతో చెంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిలిచిన వర్షపు నీరు కరుస్తున్న దోమల వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు వీరిని వెంటాడుతున్నాయి. జనవరి నుంచి అధికారికంగా 48 డెంగ్యూ కేసులు నమోదు కాగా చికున్ గున్యా మూడు కేసులు నమోదయ్యాయి. ఇక మలేరియా , టైఫాయిడ్ , చర్మ వ్యాధులు , గుండె చికిత్స తదితర కేసులు అధికంగా నమోదవుతున్నాయి. గతంలో చెంచుపెంట అప్పాపూర్‌లో ప్రాథమిక చికిత్స కోసం సబ్ సెంటర్ ఉండేది. కరోనా కంటే ముందే సబ్ సెంటర్ ను ఎత్తేసి మొబైల్ కేంద్రాన్ని నడుపుతున్నారు. స్థానికంగా వైద్యాలయం లేక పోవడంతో అత్యవసర సమస్య వచ్చినప్పుడు మరణమే శరణ్యమవుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో డాక్టర్ల కొరత అధికంగా ఉంది. ఉన్న డాక్టర్లు సైతం బదిలీ పై ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ఖాళీ అయిన నల్లమల అటవీ ప్రాంతంలోని ప్రాథమిక చికిత్స కేంద్రాలలో డాక్టర్ల కొరత ఏర్పడింది. అప్పాపూర్‌లో వైద్యాలయం లేకపోవడం వల్ల 30 కిలోమీటర్లు ప్రయాణం చేసి మున్నూరులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. నల్లమల తో పాటు లోతట్టు ప్రాంతాలు అత్యంత వెనుకబడిన నారాయణపేట జిల్లా వంటి మైదాన ప్రాంతాలలో సైతం అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమలు పట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లడం ఫాగింగ్ వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉంది. నిధుల కొరత పేరుతో అరకొర గా దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు మొహం చాటేయడం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రాకపోవడం పట్ల చెంచులకు మరణమే శరణ్యమైంది. వీరికి పక్కా ఇంటి నిర్మాణం లేక అడవి గడ్డి కాశతో ఏర్పాటు చేసుకున్న సెంటర్లోనే నివసిస్తున్నారు. రెవిన్యూ అటవీ అధికారుల సమన్వయ లోపం వల్ల ఇండ్ల నిర్మాణం జరగడంలేదని విమర్శలు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఏడాది పాటు ఈజీఎస్ పనులు నిర్వహించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రం లో మూడోసారి జరిగిన ఎన్నికల తర్వాత ఉపాధి హామీ పనులు ఆగిపోయాయి. దీంతో ఒకవైపు ఆరోగ్యం కాపాడుకోవడమే గగనమైతే మరోవైపు తిండిగింజల కోసం అటవీ గింజల వేటకు వెళ్లడం కష్టసాధ్యమైంది. ముఖ్యంగా భారీ వర్షాలతో పాటు అడవిలో పెరిగిన క్రూర మృగాల వల్ల అటవీ పనుల సేకరణ సైతం కష్టంగా మారింది. దీంతో ఒకవైపు ఆహార సేకరణ మరోవైపు ఆరోగ్యం చూసుకోవడం చెంచులకు కష్టంగా మారి మరణానికి దగ్గరవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ముసురుతున్న వ్యాధులను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

విజృంభిస్తున్న వ్యాధులు..

ఉమ్మడి జిల్లాలో అంతుచిక్కని వ్యాధులు జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఫీజునల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా ,చికున్ గున్యా ఫ్లూ వంటి జ్వరాలు వచ్చి కరువు జిల్లా పాలమూరును హెల్త్ ఎమర్జెన్సీ దిశగా తీసుకెళ్తున్నాయి. టైఫాయిడ్, డయేరియా వంటి రోగాలు కలుషితమైన నీటితో వస్తున్నాయి. వ్యాధులను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలు పని బాగున్నప్పటికీ డాక్టర్ల కొరత జిల్లాను పట్టిపీడిస్తున్నది. విష జ్వరాల సమయంలో రోగనిర్ధారణ చేయాలంటే సాంకేతిక నిపుణులు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించి రోగాల కుంపటి నుంచి బయటపడేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి..

జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల వల్ల విజురుందిస్తున్న వ్యాధులను అరికట్టాలంటే ముందు హెల్త్ ఎమర్జెన్సీగా కర్నూలు జిల్లాలను ప్రకటించాలి. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు అధిక నిధులు కేటాయించి ఫాగింగ్ బ్లీచింగ్ పౌడర్ వంటివి అందేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా కరోనా లాంటి విపత్తు వస్తే ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డాక్టర్లను భర్తీ చేయడంతో పాటు సాంకేతిక సిబ్బందిని ల్యాబ్ టెక్నీషియన్సును నియమించి ముసురు రోగాలను అరికట్టాలని కోరుతున్నాం. లేకపోతే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సి వస్తుంది.

- ఆర్ శ్రీనివాసులు,
సీపీఐ(ఎం)జిల్లాకార్యదర్శివర్గసభ్యులునాగర్ కర్నూల్

రోగం ఏదైనా వైద్యం అందిస్తాం..

చెంచు పెంటలతో పాటు జిల్లాలో ఎక్కడ వైద్యం అందకపోయినా వెంటనే స్పందిస్తాం. రోగమేదైనా మందులు అందుబాటులో ఉన్నాయి. మలేరియా డెంగ్యూ సైన్సా వంటి వ్యాధుల పట్ల ప్రజల జాగ్రత్తగా ఉండాలి. నేటి నిలువ లేకుండా మురుకు గుంతలు ఉండకుండా చూసుకోవాలి. చెంచుపెంటలోని అప్పాపూర్ కోసం ప్రత్యేక సబ్ సెంటర్ కావాలని ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే చెంచుపేటలో వైద్యం ప్రారంభిస్తాం.

- స్వరాజ్యలక్ష్మి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి.

అటవీ సంపద కాపాడడంలో..
సిబ్బంది పాత్ర కీలకం : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అటవీ సంపద పరిరక్షణ కోసం పని చేస్తూ అమరులైన అటవీ అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల స్థూపం వద్ద స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పుష్పగుచ్చాలనుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అటవీ సంరక్షణలో ప్రాణాలర్పించిన అటవీ అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని అన్నారు. అటవీ సంరక్షణలో ప్రాణాలు కోల్పోయిన వారి సేవలకు గుర్తుగానే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 23 మంది అటవీ అధికారులు, సిబ్బంది అమరులైనారని, అటవీ సంపద అయిన కలప, అక్రమ రవాణా జరగకుండా నిరోధించే క్రమంలో వారు ప్రాణాలర్పించారని, ప్రతి ఒక్కరూ చెట్లను రక్షించుకోవాలని, మన జిల్లాలో అటవీ శాతం తక్కువ ఉందని, చెట్లను విరివిగా నాటాలని అన్నారు. ఈ సందర్భంగా అటవీ సంరక్షణలో ప్రాణాలు కోల్పో యిన జిల్లాకు చెందిన అటవీశాఖ అధికారులు, సిబ్బందిని స్మృతిస్తూ అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అడవులను అటవీ సంపదను సంరక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన అటవీ అమరవీరుల స్మరిస్తూ, అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, అడవులను నమ్ముకొని బతుకుతున్న చెంచులు, లంబాడ ఇతరుల జీవనోపాధికి ఎటువంటి భంగం కలగాకుండా అడవులను సంరక్షించు కోవాలని అన్నారు. ముందు తరాల వారికి అడవులను కాపాడుకునేందుకు ప్రత్యేకించి విద్యార్థిని విద్యార్థులకు, యువతకు అర్థమయ్యేలా అటవీ శాఖ తరఫున ప్రచారం నిర్వహించాలని చెప్పారు. రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని, అలాగే అటవీ సంపద కాపాడుకునే విషయంలో ఎవరైన అడ్డు వస్తే సహించేది లేదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు , జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

వినాయక నిమజ్జనంలో..
డీజేలు పెడితే చర్యలు తప్పవు

- జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్



నవ తెలంగాణ - మిడ్జిల్

వినాయకుని నిమజ్జనంలో డీజిల్ పెట్టి గొడవలు సృష్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జునగౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.. బుధవారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి గొడవలు అవంచనేయ సంఘటనలు జరగకుండా ఆ మండపం నిర్వాహకులు భాద్యత తీసుకురావాలి తీసుకోవాలని సూచించారు మండపంలో ఇద్దరు వ్యక్తులు అన్న ఖచ్చితంగా రాత్రి వేళలో ఉండాలని తెలిపారు. గొడవలకు తావివ్వకూడదని, సోషల్ మీడి యాలో విద్వేష పూరిత పోస్ట్ లు పెట్టినా, రేచగొట్టే పోస్టులు పెట్టినా, అవమానకరంగా పోస్టులు పెట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతియుత వాతావరణంలో మద్యం సేవించకుండా వినాయకుల నిమజ్జనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతా ంజలి, ఎంపీఓ జగదీష్, ఏఎస్ఐ బాలకృష్ణ, వివిధ గ్రామాలకు చెందిన వినాయక మండపాల నిర్వాహకులు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుగ్గి గాయత్రికి పీహెచ్‌డీ పట్టా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పాలమూరు జిల్లాకు చెందిన పరిశోధకురాలు దుగ్గి గాయత్రికి పీహెచ్‌డీ పరిశోధన పట్టా లభించింది. ఉస్మానియా విశ్వవి ద్యాలయం ఓరియంటల్ లాంగ్వేజెస్ విభాగంలోని తెలుగు శాఖలో " పాలమూరు జిల్లా బాలసాహిత్యం- పరిశీలన " అనే అంశంపై డా. హెచ్. కిషన్ పర్యవేక్షణలో, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధానాచార్యులు డా. సిల్మానాయక్ మార్గదర్శకత్వంలో గాయత్రి పీహెచ్‌డీ పూర్తి చేశారు. దుగ్గి గాయత్రికి పీహెచ్‌డీ పరిశోధన పట్టా లభించడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

తండ్రి మందలించాడని..
కుమార్తె ఆత్మహత్య

నవ తెలంగాణ- గండీడ్/మహమ్మదాబాద్

తండ్రి మందలించాడని మనస్థాపానికి గురై కుమార్తె ఆత్మహత్య చేసుకుంది. మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి వివరాల మేరకు.. దేశాయిపల్లి గ్రామానికి చెందిన దంపతుల కుమార్తె(14)మంగళవారం పుట్టినరోజు సందర్భంగా తల్లి ఇచ్చిన రూ.200లతో తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంచింది. చాక్లెట్లు ఇవ్వడానికి డబ్బు ఎక్కడదని తండ్రి అడగగా మనస్థాపానికి గురైన కుమార్తె ఇంట్లో ఉన్న ఏదో గుర్తుతెలియని ఎలుకల మందు తాగి అస్వస్థతకు గురైంది. ఏమైందని తల్లి అడగడంతో ఎలుకల మందు తాగానని చెప్పడంతో వెంటనే మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

తెలంగాణ విలీనం, వాస్తవాలు వక్రీకరణలు ..
పుస్తకావిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ విలీనం వాస్తవాలు వక్రీకరణలు అనే పుస్తకంను బుధవారం సీపీఐ(ఎం) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ విడుదల చేసింది. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని, ఆ పోరాటంలో 4000 మంది యువకిశోరాలు అమరులైనారని ,ఆ పోరాట వారసత్వంతోనే నేటికీ తెలంగాణలో ప్రజా పోరాటాలు ఉద్యమాలు, అభ్యుదయవాదులు కవులు కళాకారులు చరిత్రను భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. నేడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాని పరివార శక్తులు చరిత్రను వక్రీకరించి అబద్ధ ప్రచారానికి పూనుకుందని ,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లోను వారి పాత్ర లేకపోగా, బ్రిటిష్ వారికి, తెలంగాణలో భూస్వాములకు వంత పాడిన చరిత్ర వారిదని ,అట్లాంటి వారే నేడు దేశభక్తులుగా ఫోజులు కొడుతున్నారని ధ్వజమెత్తారు . తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమరయ్య ,రావి నారాయణరెడ్డి పుచ్చలపల్లి సుందరయ్య , భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి ,మల్లు స్వరాజ్యం, కే కృష్ణమూర్తి తదితరుల నాయ కత్వంలోలి భూస్వామ్య విధానానికి వెట్టి చాకిరీకి దోపిడీకి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా తిరుగుబాటు చేశారని అన్నారు. ఆ పోరాటమే భూమిని ఏజండగా మార్చి భూసంస్క ణ లకు నాంది పలికిందని , అట్లాంటి పోరాటాన్ని వక్రీక`రిస్తూ బీజేపీ దాని పరివార శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనించాలన్నారు. దేశంలో జరిగిన అనేక పోరాటాల్లో కమ్యూనిస్టులే నాయ కత్వం వహించినరని, తెలంగాణలో నిజాంను పదవీ భ్రష్టుడిని చేసిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈ తెలంగాణకు స్వాతంత్ర్యం ,స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం లభించిందని, ఏ చరిత్ర లేని వారు నేడు దేశభక్తులుగా పోజులు కొట్టడం మానాలని, భావితరాలకు వాస్తవ చరిత్రను అందించాలని డిమాండ్ చేశారు. చిట్యాల ఐలమ్మ వర్ధంతి రోజు ఆమె ఫోటోకు దండలు వేసిన వారు పత్రికల్లో పెద్ద అక్షరాల్లో రాయించుకున్న అనేకమంది ఆమె ఆశయాలకు భిన్నంగా వ్యవహరించే వారు ఉన్నారని, ఆమెకు దండలు వేయడం అంటే ఆమె ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు . తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా వారం రోజులపాటు గ్రామాలు పట్టణాల్లో విస్తృతంగా సభలు సమావేశాలు నిర్వహిస్తూ 17వ తేదీ రోజు తెలంగాణ విలీన దినోత్సవాన్ని పార్టీ శ్రే ణులు నిర్వహించాలని, ప్రజలు , అభ్యుద యవా దులు, యువకులు , కవులు , కళాకారులు పెద్ద ఎ త్తున విలీన దినోత్సవంలో పాల్గొనాలని కో రారు. . ముస్లింలకు హిందువులకు తగాదాలు పెట్టి రజాకార్ సినిమా తీసి చరిత్రను వక్రీకరించారని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17వ తేదీ నిజాం నిరంకుశత్వం నుంచి భారత దేశంలో విలీనం అయిందని, భూస్వామ్య పీడ విరగడైన నేటికి ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కమ్యూనిస్టులు ఆశించిన సోషలిజం రాలేదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజలంతా తిరుగుబాటు చేసి కమ్యూనిస్టుల నాయ కత్వంలో పోరాటం జరిగిందని, విధి లేని పరిస్థి తిలో నిజాం లొంగిపోయి భారత దేశంలో విలీనమ య్యా డన్నారు. దీనిని మసిపూసి మారేడు కాయ చేస్తూ ముస్లిం నిజాంకు వ్యతిరేకంగా హిందువులు పోరా టం చేసి తెలంగాణను భారతదేశంలో విలీనం చేశా రని, బీజేపీ దాని పరివార్ శక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బొల్లె చంద్రకాంత్ ,రాజ్ కుమార్ ,భగ వంతు, సురేష్ భరత్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులు చదువులో రాణించాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మీ భవిష్యత్తు కోసం మంచిగా చదువాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ బాలుర , బాలికల జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో అందిస్తున్న ఎప్సెట్ , నీట్ శిక్షణా తరగ తులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఎప్సెట్, నీట్ శిక్షణ పొందుతున్న విద్యార్థులను శిక్షణపై అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్స్ చెప్పింది విని శిక్షణ పొందుతున్న వారు ఎంచుకున్న మెడికల్ లేదా ఇంజినీరింగ్ లో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్‌కు పేరు తేవాలని సూచించారు. అందరు కూడా ప్రతి రోజూ తప్పకుండా తరగతులకు హాజరు కావాలని విద్యా ర్థులకు సూచించారు. మీకు ఏ ఇబ్బందులూ ఉన్న వెంటనే మా దృష్టికి తీసు కురావాలని చెప్పారు. ఇక్కడ లెక్చరర్స్ మీకోసం ఎంతో శ్రద్ధ తీసుకుని కష్టప డుతున్నారని, వారి కష్టం, మీ శ్రమ కలిసి మంచి ఫలితాలు రావాలని ఆశా భావం వ్యక్తం చేశారు. లెక్చరర్స్ నిర్వహించే ప్రతి పరిక్షలకు విధిగా విద్యా ర్థులు పాల్గొనాలని చెప్పారు. వచ్చే రెండు సంవత్సరాలు మీ భవిష్యత్తు దృష్ట్యా చదువుపై శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ భగవంతాచారి, కౌసర్ జాహన్, లెక్చరర్స్ శశికళ, రవి, కవిత, సాదిక్ , నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి , ఫయాజ్ పాల్గొన్నారు.

వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

గ్రామపంచాయతీ కార్మికుడు వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ వర్కర్ కొప్పుల వెంకటయ్య తండ్రి రాములు వయసు 49 సంవత్సరంలో గత 20 సంవత్సరములుగా మల్లాపూర్ గ్రామ పంచాయతీలో వాటర్ మెన్, ఎలక్ట్రీషన్‌గా పని చేస్తున్నారని తెలిపారు. .10 తేదీన మంగళవారం గ్రామపంచాయతీ సెక్రటరీ ఆదేశాల ప్రకారం వీధిలైట్లు వేస్తుండగా స్తంభం పైన కరెంటు షాక్ గురై స్తంభం పైనుంచి కింద పడగా నడుము వెన్నపూస విరిగాయని మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నా వెంకటయ్యను బుధవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ ,డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ యాదవ్ పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం ,భరోసా ఇచ్చారు. అతనికి భార్య ,కుమారుడు, కూతురు ఉన్నారని. చికిత్సకు అవసరమైన ఖర్చులను ప్రభుత్వం భరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు. డిపిఓ గారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఐదు లక్షల రూపాయలు తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని దళిత కుటుంబమైన వెంకటయ్యకు ఆర్థిక తోడ్పాటు అందించాలని కుటుంబానికి భరోసా కల్పించాలని, పెండింగ్ జీతం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు . లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగిని గొలుసుతో కట్టేసి దాడి చేసిన ..
రాజమ్మను తక్షణం అరెస్టు చేయాలి

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ)ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు పీ.సురేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిని సుమలతపై అకారణంగా గొలుసులతో కట్టేసి పాశవికంగా దాడి చేసిన యూనియన్ లీడర్ రాజమ్మను తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:- ప్రభుత్వ వైద్య రంగంలో స్వార్థ ప్రయోజనాల కోసం కొంతమంది తాడు బొంగరం లేని స్వతంత్ర యూనియన్లు అసోసియేషన్స్ ఏర్పాటు చేసుకుని వైద్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆర్థిక అరాచకాలతో పాటు కక్ష సాధింపు చర్యలతో దాడులకు దిగడం బాధాకరమని అన్నారు. యూనియన్లు అసోసియేషన్స్ కార్మికుల ఉద్యోగుల హక్కుల సాధనకు సంక్షేమానికై ముందు భాగాన నిలబడి పోరాటాలు చేయాలని కానీ యూనియన్లు ముసుగు తొడుక్కొని స్వార్థ ప్రయో జనాల కోసం కార్మికులను ఉద్యోగులను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, దాడి చేసిన యూనియన్ లీడర్ రాజ్యమ్మను తక్షణమే అరెస్టు చేసే శిక్షించాలని, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆస్పత్రి బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, కోశాధికారి బుచ్చన్న,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు బీ.చెన్నయ్య, కార్యదర్శి జే.న రసింహ, సీనియర్ నాయకులు జీ.మొగులయ్య ఉద్యోగులు కార్మికులు యాదయ్య, అంజలయ్య, జ్యోతి, నాగలక్ష్మి, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

వనపర్తి

గురువారం | సెప్టెంబర్ 12, 2024 | www.navatelangana.com

గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి ఆర్డీవో కార్యాలయంలో భద్రపరిచిన వీవీ ప్యాట్లు, కలెక్టరేట్‌లో భద్రపరిచిన శిక్షణ నిమిత్తం వాడిన ఈవీఎంలను బుధవారం రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో వనపర్తి తాసీల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన శాశ్వత గోదాంలో భద్రపరిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. అదనపు కలెక్టర్ నాగేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న తాత్కాలిక గోదామును తెరిచి అందులోని వీవీప్యాట్లను తరలించినట్లు తెలిపారు. రిపేరులో ఉన్న ఒక కంట్రోల్ యూనిట్, 9 వీవీ ప్లాట్లను మరమ్మతు నిమిత్తం హైదరాబాదులోని ఈసీఐఎల్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్లు కిషన్, చాంద్‌పాషా, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ కాంగ్రెస్ నుండి వేణాచారి, బీజేపీ నుంచి బి.కుమారస్వామి, సీపీఎం పరమేశ్వర చారి, బీఆర్ఎస్ జమీల్,టీడీపీ నుంచి కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో వసతులకు ప్రతిపాదనలివ్వాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్



జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తక్షణం అవసరం ఉన్న మౌలిక వసతులపై ప్రతి పాదనలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూపర్వైజర్లను ఆదేశించారు. బుధవారం ఆయన చాంబర్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ, సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు మరుగుదొడ్లు, తాగునీటి కులాయి, కిచెన్, ఫ్లాట్ ఫారం, ఫ్లోరింగ్, ప్రహరీ గోడ, ఇతరత్రా మరమ్మతు పనుల అవసరాలపై నివేదిక ఇవ్వాలని సీడీపీఓలకు సూచిం చారు. సొంత భవ నాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలన్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

• ఎస్పీ ఆర్.గిరిధర్



నల్లచెరువు వద్ద నిమ్మజన్న ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా చర్యలు చేపట్టామని ఎస్పీ ఆర్.గిరిధర్ తెలిపారు. బుధవారం ఆయన వనపర్తి పట్టణంలో గణేష్ శోభాయాత్ర వెళ్లే మార్గాలు, నిమజ్జనం చేసే నల్లచెరువువద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి అయ్యేలా సహకరించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేశామని , నిమజ్జనం చేసే ప్రాంతాల్లో అవసరమైన క్రేన్లు, గజ ఈతగాళ్లను ఉంచామని వివరించారు. శోభాయాత్ర వెళ్లే మార్గాల్లో ఇతర శాఖల యొక్క సమన్వయంతో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, నిమజ్జనం సందర్భంగా డిజిటల్ సౌండ్ సిస్టం, బాణాసంచా కాల్చరాదన్నారు. ముఖ్యంగా యువకులు నిమజ్జన సమయంలో సంయమనం పాటిస్తూ చట్టానికి లోబడి నడుచుకోవాలన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లి దండ్రులు కూడా తమ పిల్లలకు అర్థమయ్యే రీతిలో నచ్చ చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ డీఈ నాగభూషణం, టౌన్ ఎస్సై జయన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు బోధించిన ఎస్పీ

వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలు, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు ప్రేరణ కలిగించేలా ఉపాధ్యాయుడిగా వ్యవహరించి తెలుగు వర్ణమాలతో పాటు గణితంలోని పలు అంశాలను బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమికవిద్య స్థాయిలో నేర్చుకున్న అంశాలు భవిష్యత్‌లో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించి షీటీం ప్రత్యేకతలను విద్యార్థి నులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, సీఐ నాగభూషణం, ఎస్సై జయన్న ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీరవనిత ఐలమ్మ



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

చాకలి ఐలమ్మ తెలంగాణ వీర వనిత అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి మహబూబ్‌పాష అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ సీనియర్ నాయకుడు ఎం.వెంకటస్వామితో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ రజాకార్లు, దేశ్‌ముఖ్‌లను ఎదురించి భూ పోరాటానికి నాందిపలికారన్నారు. ఆమె ధైరసాహసాలను సమాజానికి తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రవి ప్రసాద్, నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య బిచ్చన్న, మల్లయ్య, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా శాఖ ముఖ్యకార్యదర్శిగా మహేష్

నవతెలంగాణ-వనపర్తి రూరల్



వనపర్తి పట్టణంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో బుధవారం శాఖ సభ్యుడు బాబు అధ్యక్షతన చేగువేరా శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ సభ్యుల అభిప్రాయం మేరకు చేగువేరా శాఖ కార్యదర్శిగా గడ్డికోపుల మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పార్టీ ఆదే శాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఎం నాయకులు కే.రాజశేఖర్, ఎస్.రాము, బి.బాబు, జి.విన య్, జి.గోపాల్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

• ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష మాట్లాడుతూ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు సత్తార్, ఖాజా మైనుద్దీన్, శైలజా, మన్నెమ్మ, నాగమ్మ,బాలకిష్టమ్మ పార్వతమ్మ,బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ - మధనాపురం



దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మదనపురం కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఎమ్మెల్యేను పరామర్శించారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో అజ్జకొల్లు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, మోహన్‌రెడ్డి, రాములుగౌడ్, నారాయణ, పరశురాంరెడ్డి బ్రహ్మయ్య చారి తదితరులు ఉన్నారు.

భూ సేకరణలో ప్రభుత్వ విధివిధానాలు పాటించాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

• ఆర్డీవో సిబ్బంది, తహసీల్దార్లకు శిక్షణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

భూసేకరణ చేసేటప్పుడు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు సూచించారు. బుధవారం భూసేకరణలో రెవెన్యూ అధికారులకు ఎదురౌతున్న ఇబ్బందులు, అనుసరించాల్సిన విధివిధానాలపై బుధవారం ఎన్ఐసీ హాల్‌లో రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా భూసేకరణ ప్రత్యేకాధికారి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, తాసీల్దార్లకు శిక్షణను ఇచ్చారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ సురభి

అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలి

జనవరి 1 2025 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తైన ప్రతి యువతను ఓటరు జాబితాలో చేర్చేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం 4,5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల సంఖ్యను అన్ని మండలాల తాసీల్దార్లకు ఇచ్చామని వాటి ప్రకారం ఇప్పుడు ఎంతమంది 17 నుండి 18 సంవత్సరాల వయస్సు ఉంటారో తెలిసిపోతుందన్నారు.

ఇప్ప టి వరకు తాహసీల్దారులు తీసుకున్న ఫారం 6 చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయన్నారు. అర్హులైన యువతను గుర్తించేందుకు కళాశాలల్లో విద్యార్థులను, పెళ్లైన జంటలను గుర్తించాలని సూచించారు మృతి చెందిన ఓటర్ల పేర్లను ఫారం 7 ద్వారా జాబితా నుండి తొలగించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఓటర్ల నమోదుకు సహకారం తీసుకోవా లన్నారు. ఎలక్టరల్‌రోల్ జాబితాలో వికలాంగులను గుర్తించి మార్కింగ్ చేయాలని, పోలింగ్ కేంద్రాల రేషనలై జేషన్ ప్రతిపాదనలు సిద్ధంచేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

క్రీడాకారులకు అండగా స్పోర్ట్స్ అథారిటీ

• ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించాలి

• రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

• అంతర్జాతీయ క్రీడాకారిణికి సన్మానం



అంతర్జాతీయ క్రీడాకారిని సౌమ్యను సన్మానిస్తున్న కేఎల్‌ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు

నవతెలంగాణ-పెబ్బేర్

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారు లకు అండగా ఉంటుందని చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. పెబ్బేర్ కేఎల్‌ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కృష్ణ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారంపెబ్బేరు పురపాలిక కేంద్రంలోని ఫుట్‌బాల్ మైదానంలో అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గూగుల్‌లోతూ సౌమ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి శివసేనారెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో క్రీడా పాలసీ లేకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. దాని ఫలితంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ క్రీడా పాలసీని సిద్ధం చేశారన్నారు. పెబ్బేర్‌లో 10 ఎకరాల స్థలాన్ని మున్సిపాలిటీ క్రీడా ప్రాంగణంగా ఏర్పాటు చేయడం వల్ల స్పోర్ట్స్ అథారిటీ కింద అభివృద్ధి చేయడానికి ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. దాన్ని స్థానిక ఎమ్మెల్యే, పురపాలకవర్గం, క్రీడా అభిమానులు, నాయకులు స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రాంగణంగా మార్చితే అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో ఒలంపిక్ క్రీడల్లో తెలంగాణ నుంచి బంగారు పతకం సాధించేలా క్రీడాకారులను సిద్ధం చేస్తామన్నారు. ప్రతి గ్రామం నుండి మండలాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తామన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు తెలంగాణ ప్రభుత్వం కల్పించనుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అంతర్జాతీయ క్రీడాకారిణి సౌమ్యను ప్రభుత్వం ఆదుకుంటుందని అని భరోసా కల్పించారు.

క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే మెఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు విద్యతోపాటు క్రీడాల్లో తోడ్పాటునందిస్తుందన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ద్వారా తెలంగాణలోనే నాలుగో స్పోర్ట్స్ స్కూల్లో వనపర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామన్నారు. పెబ్బేరు లోని మున్సిపాలిటీ క్రీడా ప్రాంగణాన్ని స్పోర్ట్స్ క్రీడ మైదానంగా మార్చేందుకు అధికారులతో చర్చిస్తానని అన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారిని సౌమ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడాకారుల పట్ల వివక్షత చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కేఎల్‌ఆర్ స్పోర్ట్స్ నిర్వాహకులు కృష్ణకుమారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ప్రభుత్వం కూడా క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తే క్రీడారంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. అలాగే అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిణి సౌమ్యను పెబ్బేరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మా నించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వివిధ పార్టీల నాయకులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, పాత్రికేయులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బ్రష్టుపట్టిన పాలనను సరిచేస్తునాం

• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

• కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెబ్బేరు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పాలనను బ్రష్టు పట్టించిందని దానిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ద్వారా సరి చేస్తున్నామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నా రు. బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తాసీల్దార్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై 56 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్లపాలన ఏకపక్షంగా సాగడంతో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనతో వాటిని సరిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విడతల వారీగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. అభివృద్ధి పేరుతో అనేక అవినీతి అక్రమా లకు పాల్పడ్డారని, వనపర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై తను చర్చకు సిద్ధమ న్నారు. నీతి నిజాయితీతో నియోజ కవర్గాన్ని అందుకు రెట్టింపు అభివృద్ధి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. త్వరలోనే రైతు భరోసా అమలు చేస్తా మని, పెళ్లికానుకలో తులం బంగారు అమలుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నిందలు వేస్తున్నారని ప్రజలు వాటిని గమనించాలన్నారు. గత ఎన్నికల్లో వనపర్తి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించారని, రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన మీరు వచ్చే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ అక్కమ్మ మాట్లాడుతూ గతంలో చెక్కుల పంపిణీ చేయడంలో అవినీతి అక్రమాలు జరిగాయని విమర్శించారు. ప్రజాపాలన ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలే ప్రస్తుత ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, మహిళలకు తులం బంగారం ఇవ్వలేక పోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, వైస్‌చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు పార్వతీ మహేందర్, సుమతీ ఎల్లయ్య, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, రవీందర్ రాయుడు, దయాకర్‌రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి, యుగంధర్, షకీల్, మల్లేష్, వినయ్, సునీల్, నరసింహనాయుడు, వీరస్వామి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ఎస్పీ ప్రత్యేక పూజలు



పూజలో పాల్గొన్న ఎస్పీ రావుల గిరిధర్, కాలనీవాసులు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి పట్టణంలోని శారదనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బుధవారం ఎస్పీ రావుల గిరిధర్ దర్శించి గణనాథుడుకి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్‌నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. అనంతరం కాలనీ వాసి డాక్టర్ పోచా రవీందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పీ ప్రారంభించి కాలనీ వాసులతో కలిసి భోజనం చేశారు. ఎస్పీ వెంట సీఐ నాగభూషణం, ఎస్సై జయన్న కౌన్సిలర్ పద్మ సీనియర్ పాత్రికేయులు ఓంకార్, అమరేందర్ జిల్లా ఎలక్ట్రిషన్ సంఘం అధ్యక్షుడు చిర్ల గోవర్ధన్ సాగర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అమరచింతలో..

ఆత్మకూరు: అమరచింత మండలంలోని బీసీకాలనీ జైగణేషనగర్ లో నెలకొల్పిన వినాయక మండపాన్ని ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్ సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని, ప్రశాంత వాతావరణంలో మత్తుపదార్థాలు, మద్యం సేవించకుండా వినాయకుడి నిమజ్జనం చేయాలని మండపాల నిర్వాహకులు, యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరు మలేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో..

వీపనగండ్ల: మండల పరిధిలో ని బొల్లారం గ్రామంలో గాంధీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి కి బుధవారం ఐదోవ రోజు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• ఫారెస్ట్ అధికారిణి రాణి

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని మల్లారెడ్డి కుంటలో భారీ మొసలి సంచరిస్తుం దని రాత్రి వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారిణి రాణి సూచించారు. మల్లా రెడ్డి కుంటలో భారీ మొసలి ఉన్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటకశాఖాధికారి కల్వరాల నరసింహ వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఆయన సూ చన మేరకు ఫారెస్ట్ అధికారిణి రాణి బుధవారం మల్లారెడ్డి చెరువు పరిసరాల ప్రాంతాలను పరిశీలించి మొసలి జాడలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులో మొసలి ఉందని రాత్రి వేళ చెరువు సమీపంలోని రోడ్డు నుంచి వెళ్లే వానదారులు, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులో నీరు అధికంగా ఉన్నాయని సాధ్య మైనంత త్వరలో మొసలిని పట్టుకుంటామని తెలిపారు. ఆమె వెంట కల్వరాల్ల నరసింహా, గ్రామస్తులు ఉన్నారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి

• జిల్లా విద్యుత్‌శాఖ ఇంజనీర్ శ్రీనివాసులు



శ్రీనివాసులును సన్మానిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

నవతెలంగాణ -ఆత్మకూర్

విధులు సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా విద్యుత్‌శాఖ ఇంజనీర్ శ్రీనివాసులు సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన ఆత్మకూరు పట్టణం భార్గవి నగర్‌లోని విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులతో సమావేశమై మాట్లాడుతూ ఆత్మకూరు సర్కిల్ జిల్లాలో మొదటి స్థానంలో ఉందని అలాగే టార్గెట్ వసూలు చేయడంలో ముందుదన్నారు. అందుకుగాను ఇటీవల ముఖ్యమంత్రి ఆత్మకూరు విద్యుత్ ఉద్యోగులను ప్రశంసించడం అభినందనీయమన్నారు. అనంతరం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహ, లైన్‌మెన్లు భాస్కర్‌రెడ్డి, మొయిజ్, నవీన్, భాస్కర్‌గౌడ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఇంద్రకంటి వెంకటేశ్

నవతెలంగాణ- వీపనగండ్ల

హైదరాబాదులోని కోటి మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధ పోరాట యోధురాల చాకలి ఐలమ్మ పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో రజక విద్యార్థి సంఘం, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఎటీసీల ఫోరం సంఘం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, కోడూరు రఘు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ట్యాంక్ బండి దగ్గర విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన విస్మరించిందన్నారు. కోటి మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మహిళా యూనివర్సిటీ, ట్యాంక్ బండ్ వద్ద ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో రజక విద్యార్థి సంఘం నాయకులు డాక్టర్ లింగమయ్య , ఏర్పుల వంశీ, గుండ్రావతి శ్రీకాంత్ ఆదివాసీ విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బట్ట వెంకటేశ్వర్లు, బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోరెల్లి మహేష్ వివిధ సంఘాల నాయకులు వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహిళా మరియు శిశుఅభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో భాగంగా అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు 18 ఏళ్లలోపు బాల బాలికలు వివిధ రంగాలలో, ఆవిష్కరణలు మరియు సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతిక, సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుండి దరఖాస్తులు స్వీకరించనునట్లు తెలిపారు. అసక్తిగల వారు ఈనెల 15వ తేదీ లోగా అన్‌లైన్‌లో http//awards.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
గురువారం | సెప్టెంబర్ 12, 2024 | www.navatelangana.com



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీనం, వక్రీకరణలు అనే బుక్‌లేట్‌ను జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పేదలందరికీ ఐక్యం చేసి వీరోచిత పోరాటం చేసి 10లక్షల ఎకరాల భూమిని పంచి, 3వేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిదేనని కొనియాడారు. జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, బి.ఆంజనేయులు, శ్రీ ఆంజనేయులు, జిల్లా నాయకులు ఎస్.మల్లేష్, డి.ఈశ్వర్, అశోక్, రామయ్య, దశరథం, బాలస్వామి, శివ రాములు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-బల్మూరు



మండల పరిధిలోని తుమ్మెన పేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్‌ను బుధవారం అచ్చపేట ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిన సుధాకర్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో బైక్‌పై నుంచి పడి గాయాలైనట్లు మాజీ సర్పంచ్ విషయం తెలుసుకుని పరామర్శించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని వృత్తిరీత్యా వైద్యుడైన ఎమ్మెల్యే ఆయనకు వైద్య సలహాలు సూచనలు ఇచ్చారు. పరామర్శ కార్యక్రమంలో నాయకులు శ్రీపతిరావు, కటకం శ్రీనివాస చారి, అంతటి మల్లేష్ ఉన్నారు.

బొజ్జ గణపయ్యకు జడ్పీటీసీ పూజలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం తన స్వగ్రామమైన మారేడుమాన్ దీన్నే గ్రామ పంచాయితీ దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుని పూజలో పాల్గొన్న పెద్దకొత్తపల్లి మాజీ జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ దంపతులు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన బొజ్జ గణపయ్యకు పూజలుచేశారు. వీరితో పాటు కో-ఆప్షన్ నెంబర్, మాజీ సర్పంచ్ కందికొండ బాలస్వామి, బృందం సభ్యులు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బెదిరింపులకు భయపడకండి : షీ టీం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



అమ్మాయిలూ..! ఎవరి బెదిరింపులకు భయపడకండని నాగర్‌కర్నూల్ జిల్లా షీ టీమ్ పోలీసులు సూచించారు. షీ టీం జిల్లా ఇన్చార్జి, ఏఎస్సై విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మహిళలు, యువతులు, విద్యార్థులపై జరిగే అఘాత్యాలు, నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయిలు, మహిళలు 'అపరిచిత వ్యక్తులతో' అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దన్నారు. అమ్మాయిలకు ఏదైనా ఆపద వచ్చినపుడు వెంటనే డయల్ 100కు, లేదా షీ టీం పోలీసుల నెంబర్ 8712670759కు ఫోన్ చేయాలని, ఈ సేవలు, 24/7 గంటలు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు. ఎవరైనా సరే ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయికి ఎంపిక అభినందనీయం..

• పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్

నవతెలంగాణ - ఊరుకొండ



మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు ఊర్కొండ పేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్-14, అండర్-17 కేటగిరిలో డివిజన్ స్థాయికి సెలెక్షన్స్ నిర్వహించగా పాఠశాల నుండి 19మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల ఆవరణాలు ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామ్, పీఈటీ భీమ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన మా కూరాకుల జంగమ్మ (50) అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని ఆనిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, ముచ్చర్ల ధర్మేంద్ర రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ దార బంగారయ్య, కుడుముల జైపాల్ రెడ్డి, కృష్ణయ్య, నీరటి ఆంజనేయులు, నాగరాజు, శంకరయ్య, రాజు, ఆంజనేయులు, కటికల శ్రీశైలం, లవకుశ, నితీష్ గౌడ్, చందు రెడ్డి, కురాకుల మల్లేష్, కూరాకుల కృష్ణయ్య, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన రేవతి, లింగస్వామి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

దళిత కుటుంబానికి చెందిన రేవతి తగిలి బాలస్వామి కుమార్తె. కానీ పట్టుదలకు కృషికి మారుపేరుగా నిలిచి ఎస్సైగా తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర డీజీపీ పోలీస్ పాసింగ్‌లో పాల్గొన్నారు. ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన రేవతి ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు గ్రామంలోని శారదా విద్యా మందిర్‌లో విద్యను అభ్యసించారు. ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు నవోదయ పాఠశాల లో విద్యను అభ్యసించారు. ఎమ్మెస్సీ విద్యను సెంట్రల్ యూనివర్సిటీలో పూర్తి చేశారు. బీఈడీ ఉస్మానియాలో చేశారు. ఎస్సై పోస్టులకు సెలెక్ట్ అయి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి పట్టుదల కృషితో ఎస్సైగా రేవతి పదవి బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మండల పరిధిలోని మారడుమాన్ దీన్నే గ్రామానికి చెందిన లింగస్వామి కూడా ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించారు. లింగస్వామి జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య, మేకల లక్ష్మీ సుధాకర్‌ల కుమారుడు. మండలంలో రేవతి, లింగస్వామి ఎస్సైలుగా బాధితులు స్వీకరించిన సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, తగిలి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, శారదా విద్యా మందిర్ ప్రాథమికోన్నత పాఠశాల కరస్పాండెంట్ యూఎస్.శర్మ, ప్రధాన ఉపాధ్యాయుడు కే.భాను ప్రకాష్, పలువురు రేవతి, లింగ స్వాములను అభినందించారు.



ప్రభుత్వ సహకారం ఉపయోగించుకొని మత్స్యకారులు ఎదగాలి

• మత్స్యశాఖ డీఎఫ్ఓ రెహమాన్



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రభుత్వం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు అందిస్తున్న సహాయాన్ని ఉపయోగించుకుని మత్స్యకారులు ఎదగాలని జిల్లా మత్స్య శాఖ డీఎఫ్ ఓ రెహమాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు ఇటీవల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన సభ్యత్వం కోసం మండల కేంద్రానికి చెందిన 36 మంది మత్స్యకారులు దరఖాస్తులు చేసుకోగా వారికి మండల కేంద్రంలోని పెద్ద చెరువులో నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈత కొట్టడం, పాండి గుంజడం, వలవేయడం, తిప్పపై ఈదడం, వలఅల్లడం వంటి పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్ గంగారం, ఫీల్డ్ మెన్ నరసింహులు, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ సొసైటీ జిల్లా డైరెక్టర్ బి.సత్యనారాయణ, కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యక్షులు జంగం సత్యనారాయణ, మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

• కలెక్టర్ బాదావత్ సంతోష్
• ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి
• నాగనూల్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లపరిశీలన

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోని నాగనూల్ చెరువును పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని అధికారులకు సూచించారు. డీఎస్పీ భద్రతా చర్యల గురించి ఒక రూట్ మ్యాప్‌లను తయారు చేసి భద్రతాచర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీ.సీ కెమెరా నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ ఆర్డిఓ సురేష్ బాబు, నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, నాగర్ కర్నూల్ తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్సై గోవర్ధన్ తదితరులు ఉన్నారు.


కందనూలులో..


బిజినేపల్లిలో..

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ..

నాగర్‌కర్నూల్ మండలంలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పనితీరును, ఉపాధ్యాయుల బోధన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి క్లాస్‌రూమ్ లోకి వెళ్లి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. కేజీబీవీలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోరావాలని విద్యార్థులను కోరారు. కేజీబీవీ పరిసర ప్రాంతాల్లో నీటినిల్వతో జమ్మూ పిచ్చి మొక్కలు మొలవడంతో పాములు సంచరిస్తున్నాయని విద్యార్థినిలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ విద్యార్థినిలతో కలసి కేజీబీవీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మరుగుదొడ్లు వినియోగానికి నీటి వసతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వంటగదిని పరిశీలించి వంట మనుషులతో మాట్లాడారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలు పరిశుభ్రంగా వండి వడ్డించాలని వంట మనుషులకు ఆదేశించారు. ఇటీవలే పెంట్లవెల్లి కేజీబీవీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వంట మనుషులను విధుల నుంచి తొలగించిన విషయాన్ని వంట మనుషుల దృష్టికి తెచ్చారు. విద్యార్థుల విద్యార్థులకు అందించే కూరగాయలు బియ్యం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని ప్రత్యేక అధికారిని ఆదేశించారు. కేజీబీవీలో నెలకొన్నా సమస్యలను ప్రత్యేక అధికారిణి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామన్నారు.

మౌళిక వసతులకు చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

నవతెలంగాణ-బిజినేపల్లి

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలోని వెంకటాద్రి రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు వట్టెం గ్రామం వద్ద నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీని కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి గుట్ట కూలడాన్ని పరిశీలించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు ఇటీవల భారీ వర్షాల వల్ల గుట్ట నుండి జారిపడుతున్న మట్టి దిబ్బెల వల్ల ప్రాణహాని ఆస్తి నష్టం సంభవిస్తుందని, ఇతర పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్ అండ్ ఆర్ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నిర్మాణాలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. దేవాలయం, ఫంక్షన్ హాల్ తదితర నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్ట నుండి మట్టి దిబ్బెలు పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ శ్రీ రాములు, కాలనీవాసులు రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత

• ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి
• కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తెలకపల్లి

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలను అమలుపరిచే బాధ్యత తమ ప్రభుత్వాన్ని దేనిని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల సమావేశం హాల్లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రుణ మాఫీ అమలు చేసిందని, త్వరలోనే రైతు భరోసా పథకాన్ని కూడా అమలు చేసిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. మిగతా గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజలు ఎవరు భయపడాల్సిన పనిలేదన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, బుచ్చిరెడ్డి, ప్రకాష్, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్ ఉన్నారు.

తిమ్మాజిపేట : పేద వర్గాలలో కల్యాణ లక్ష్మీతో కళ్యాణ కాంతులు వేదజల్లుతాయని ఎమ్మెల్యే కూచికుల్లా రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి 31 చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జైకే మోహన్, పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామ రెడ్డి, నాయకులు ఉస్మాన్, దేవస్వామి, ముబారక్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాధవులు వున్నారు.

తాడూర్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 31 కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కూచికుల్లా రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా కోటి మీసేవను ప్రారంభించారు, తధానంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సమయ పాలన పాటించి సీజనల్ వ్యాధులపైన దృష్టి సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. సమయపాలన పాటించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ, డిప్యూటీ తహసీల్దార్ అహ్మద్ అలీ, నాయకులు గోవర్ధన్ రెడ్డి, సంద మల్లయ్య, యారమేష్, కోటేశ్వర్, సాంబశివుడు, శేఖర్ ఉన్నారు.


తిమ్మాజిపేటలో..


తాడురులో..



రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

• రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-కందనూలు

రెండు లక్షల లోపు రైతు రుణాలు వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో కమిటీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదని విమర్శించారు. రైతు రుణాలు అన్ని అర్హతలు ఉన్నా కూడా వ్యవసాయ శాఖ సైట్‌లో రకరకాల కారణాలు చూపుతూ మొదటి విడత రెండవ విడత మూడవ విడుదల అర్హత ఉన్న రైతులకు కూడా పలు సాంకేతిక కారణాలు లేకున్నా కూడా సాంకేతిక కారణాలు చూపుతూ రుణాలు మాఫీ చేయలేదన్నారు. ఆధార్, బ్యాంకు రుణం మ్యాచ్ కాలేదని ఒకరి ఆధార్ ఇంకొకరికి లింకు అయిందని ఒకరి ఫోన్ నెంబర్ ఇంకొకరికి లింకయ్యిందని పలు రకాలుగా కారణాలు చూపుతూ మాఫీ చేయలేదనిన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని రైతు ఆధార్ నెంబరు వనపర్తి జిల్లాలోని ఇంకో రైతుకు లింకు అయిందని సాకు చూపెడుతూ అనేక రకాలుగా ఇబ్బందులు ఉన్నాయని మాఫీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే అర్హత ఉన్న ప్రతి రైతు కూడా మొదటి, రెండవ, మూడవ విడుదల మాఫీ కానీ రైతులందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పలు రకాల సాంకేతిక కారణాలతో మూడు విడతల్లో మాఫీ గాని రైతులకు వెంటనే సర్వే నిర్వహించి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా రుణాలు మాఫీ కానీ రైతులందరిని సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని దిబ్బందనం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సి.బాల్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి జి.లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, నాగరాజు గౌడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి వాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలి

• జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.స్వరాజ్య లక్ష్మీ

నవతెలంగాణ-కందనూలు

ప్రతి చిన్నారికి వాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.స్వరాజ్య ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వాక్సినేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని వ్యాక్సిన్ డ్యూ లిస్ట్‌లో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్‌కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలన్నారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూవిన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమ ఏరియాలో ప్రతి రోజూ కనీసం యాభై ఇండ్లల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని, రోజువారీగా తమ ప్రాంతాలలో నమోదు అవుతున్న జ్వర పిడుతుల వివరాలను అందచేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ మీ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్, జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి ఫసియోద్దీన్, ఏఎన్ఎం వనజ, ఆశా కార్యకర్తలున్నారు.

బల్మూరు : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది విధిగా పాటుపడదామని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తారాసింగ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులతో వచ్చే ప్రజలకు సరైన వైద్యం అందించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ ప్రశాంతి, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, సూపర్వైజర్ వెంకటమ్మ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.


కందనూలులో..


బల్మూరుప్త్రలో

'ప్రశాంతంగా వినాయక నిమజ్జనం చేయాలి'

నవతెలంగాణ-కొల్లాపూర్



ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించాలని కొల్లాపూర్ ఎస్సై మహేష్ అన్నారు. బుధవారం పోలీసు స్టేషన్‌లో మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వినాయక నిమజ్జనం సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేయాలని సూచించారు. మండలంలోని 7 అడుగులపై ఉన్న వినా యకులను నిమజ్జనం చేసేందుకు సోమశిల కృష్ణనది ఒడ్డున అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. నిర్వాహకులు నిమజ్జనం రోజున ప్రజలకు ఇబ్బందిని గలగించకుండా బాణా సంచలన పేల్చకుండా, డీజే సౌండ్‌ను ఏర్పాటు చేసుకోకుండా ఏదైతే సంప్రదాయం ప్రకారం నిమజ్జనం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా మహబూబాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయి ప్రజలు నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకోవాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వ్యాపారాల సముదాయాల దగ్గర విరాళాలు సేకరించి రాష్ట్ర కేంద్రానికి పంపించామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయి సర్వం కోల్పోయి పంటలు నష్టపోయి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారికి కనీస సౌకర్యాలు అందాలంటే ప్రజలంతా ముందుకు వచ్చి వారికి ఆర్థికంగా హార్దికంగా సహకారాలు అందించాలని అప్పుడే వరద బాధితులు మళ్లీ సంతోషమైన జీవితం గడుపుతారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వరద బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని ఇల్లు కోల్పోయిన వారికి పునరావాసం కింద డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు మంజూరు చేయాలని ఇసుక మేటలు వేసిన పొలాలలో ఇసుక మేటలు తొలగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, ఈశ్వర్, సహాయ కార్యదర్శి మల్లేష్, పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, లక్ష్మణ్, ఆంజనేయులు, కాశన్న, సత్యనారాయణ, దశరథం, ఆంజనేయులు, శివ, రాములు పాల్గొన్నారు.

రుణాలను సకాలంలో చెల్లించాలి : ఏపీఎం

నవతెలంగాణ - తెలకపల్లి



మహిళా సంఘాల సభ్యులు స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఏపీఎం నిరంజన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దూరులోని గ్రామ సంఘం నాయకత్వ మార్పిడి సమావేశం శశికళ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, శ్రీనిధి రుణాలు బ్యాంకు రుణాలు సమైక్య నుంచి సీఐఎఫ్ తీసుకున్న రుణాలు వెంటనే ప్రతి నెల సక్రమంగా చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రతినెల లావాదేవీలను పుస్తకంలో రాయించుకోవాలని కోరారు. అనంతరం నాయకత్వం మార్పిడి ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలుగా షాహిన్ బేగం, కార్యదర్శిగా శిరీష, కోశాధికారిగా యాదమ్మ ఉపాధ్యక్షురాలుగా సైదమ్మ, సహాయ కార్యదర్శిగా సులోచనమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శశికళ, పావని, గీత, సీసీ సుగుణయ్య, వివోఏ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.


పౌష్టికఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సీడీపీఓ



నవతెలంగాణ-తెలకపల్లి

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సీడీపీఓ సంగీత అన్నారు. బుధవారం పోషణ మాసం పోషణ అభియాన్‌లో భాగంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని సెక్టార్ సూపర్వైజర్ విజయమ్మ, పద్మ, సుఖ సెంటర్ నిర్వాహకురాలు సునీతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతివ్యక్తి రోజూ భోజనంలో ఆకుకూరలు, పాలు, పండ్లు వంటి పోషక ఆహారాలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం మండల పురవీధుల గుండా అంగన్వాడీ ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ఇండ్లల్లో పోషణ సంబరాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇటీవల 65ఏళ్లు పైబడిన అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, విజయమ్మ, ఎం.పద్మ, ఉపాధ్యాయులు డి.చంద్రకళ, కృష్ణవేణి, అన్ని సెంటర్ల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఏపీఎం నిరంజన్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : చిన్నపిల్లలకు బాల్యం నుంచే పౌష్టికాహారం తినిపిస్తే బలంగా తయారవుతారని, అందుకోసం అంగన్వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టిక ఆహారాన్ని చిన్నపిల్లలకు తినిపించాలని అంగన్వాడీల సూపర్వైజర్ జయలలిత అన్నారు. మండల పరిధిలోని పెద్ద కారుపాముల గ్రామంలో సెప్టెంబర్‌లో జరిగే పోషక మాంస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ వెంకటరమణమ్మ, అంగన్వాడీ టీచర్లు నిర్మల, మంజుల, భాగ్య, మాధవి, జయసుధ గీత శిరీష, తోపాటు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, గర్భిణీలు, బాలింతలున్నారు.



వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి : మండలంలోని కారుకొండ తాండకు చెందిన శంకర్ నాయక్(32) ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంటిలో ఫ్యానుకు ఉరి వేసుకుని చనిపోయాడు. గమనించిన స్థానికులు బుధవారం చూడగా అతను చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై కథనం మేరకు మృతుని భార్య అగు మంగ గతవారం రోజుల నుండి తన పిల్లలతో ఎవరికి చెప్పకుండా పుట్టింటికి వెళ్లపోయిందని మనస్థాపనతో ఉరి వేసుకుని చనిపోయాడని మృతుని అన్న రాముల నాయక్ పోలీసులకు సమాచారంతో కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు.

మనస్థాపంతో సీనయ్య మృతి

బిజినేపల్లి : మండలంలోని రామ్ రెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఆరేపల్లి సీనయ్య తన మనుమరాలు అనారోగ్యంతో చనిపోయిందని మనస్థాపనతో సోమవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా బుధవారం చనిపోయాడని స్థానిక ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము,నాగర్‌కర్నూల్

ఆర్.సి.నెం.013/NUHM/HWC/2024 తేది.11.09.2024

[illegible] T.G. [illegible] 124 AYUSHMAN AROGYA MANDHIR(AAMs)Under NHM [illegible] IEC Materials with IT Support [illegible] (SEALED TENDERS) [illegible] Table [illegible]

SL.NO	PARTICULARS	Qty
1	Printed Registers (13 Nos Each AAM)	124 SETS
2	IEC Posters (33 Nos each AAM)	124 SETS
3	Signages Set (12 Nos Each AAM)	124 SETS
4	Wifi Dongle with 1year warranty Internet plan	124 SETS

సీల్డ్ టెండర్లు (SEALED TENDERS) [illegible] New IDOC Building Kollapur 'X' Road Nagarkurnool Room No.528 2 nd floor [illegible] 12-09-2024 [illegible] 18.09.2024 [illegible]

జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయము
నాగర్‌కర్నూల్ జిల్లా

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గురువారం | సెప్టెంబర్ 12, 2024 | www.navatelangana.com

రేపటి ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి వెంకట్ రామ్ రెడ్డి

నవతెలంగాణ - ఊట్కూర్

రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రైతాంగ సంవత్సరం పరిష్కరించాలని కోరుతూ ఈనెల 13న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని రైతులు విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రెండు లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి 9 నెలలు గడిచిన నేటికీ రుణమాఫీ కాలేదని షరతులు విధించి 40శాతం వరకు మాత్రమే రైతు రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. వానాకాలం ఖరీఫ్ పూర్తి కావస్తున్న నేటికీ రైతు భరోసా అమలు కాక మళ్ళీ రైతులు ప్రైవేట్ వారి దగ్గర అప్పులు చేసి విత్తనాలు ఎరువులు తీసుకొని వ్యవసాయం చేసే పరిస్థితి దాపురించిందన్నారు. రైతులు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొంతమంది రైతులు వ్యవసాయానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వేసిన పంటలు పత్తి, కంది, వరి, జొన్న, పెసరతో పాటు కూరగాయలు మునిగిపోయాయని పేర్కొన్నారు. దీంతో రైతులు తీవ్ర నష్టం మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్ట పరిహారం పూర్తిస్థాయిలో రుణమాఫీతో పాటు రైతు భరోసాను వెంటనే అమలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని రైతు భరోసానం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇంచార్జ్ పీపీగా ఆకుల బాలప్ప నియామకం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేటలోని ఫాస్ట్ ట్రాక్ (రేప్ అండ్ ఫోక్సో) కోర్టులో, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో ఇంచార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆకుల బాలప్పను నియమిస్తూ ప్రభుత్వం G.O.Rt.No. 738 ఆగస్టు 31న ఉత్తర్వులను జారీ చేసింది. ఆకుల బాలప్ప ప్రస్తుతం నారాయణపేట జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేషన్స్ జడ్జి కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆకుల బాలప్పకు అదనపు బాధ్యతలు ఇచ్చింది. ఈ నియామకం తదుపరి ప్రభుత్వపుఉత్తర్వులు వచ్చేవరకు ఉంటాయని నారాయణపేట జిల్లా కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శంకరయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత : ఎస్సై



నవతెలంగాణ- మరికల్

మరికల్ మండల కేంద్రంలో అశోక్ నగర్‌కు చెందిన వై.ఇంద్రజ అనే మహిళ మరికల్ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి తక్కువ ధరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించి వాటిని ఎక్కువ ధరకు అమ్మడానికి కన్మనూర్ గ్రామం లోని ఒక ఇంటిలో రేషన్ బియ్యా న్ని డంపు చేయడం జరిగింది. ఈ విషయాన్ని మరికల్ పోలీసులు పక్కా సమాచారంతో ఎస్సై మురళి పోలీస్ సిబ్బంది అధికారులతో దాడులు నిర్వహించి 17.80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సివిల్ సప్లై డిటీ కాలప్పతో పంచనామ చేసిన అనంతరం ఇంద్రజ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మురళీ తెలిపారు. ఈ సందర్భంగా మరికల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మడానికి చూస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్ఐ హెచ్చరించారు.

హిందీ ప్రచార సమితి లో విద్యార్థులకు క్విజ్ పోటీలు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి నారాయణపేట వారు హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు దేశ భక్తి, భక్తి పాటలు, డిక్టేషన్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15న నగదు బహుమతులను స్థానిక హిందీ ప్రచార సమితి కార్యాలయంలో అందచేస్తారని హిందీ ప్రచార సమితి కార్యదర్శి అమర్నాథ్ కాంబ్లె, సభ్యులు సుఖ్ దేవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, దత్తాత్రేయ, శంకర్, హెచ్.నర్సింహా, అరవింద్, బాలకృష్ణ, ఉజ్వలా, విజయలక్ష్మి, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ చేపట్టే ఆందోళనను విజయవంతం చేయండి : ఎం.బాల నరసింహ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం లక్ష్మణాచారి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ మధ్య కురిసిన అకాల వర్షాల కారణంగా ప్రజలకు జరిగిన ప్రాణనష్టం, ఆర్థిక నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులకు గండ్లు పడి, రైతులు వేసిన పంటలకు నష్టం జరగడమే గాక, వందలాది పేద ప్రజల మట్టి ఇండ్లు కూలిపోయాయన్నారు. కేంద్రం ఇప్పటికైనా రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి, జాతీయ విపత్తుగా ప్రకటించి పదివేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని కలెక్టరేట్ల ముందు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని ఉమ్మడి జిల్లా నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బీసీ జనగణనపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం పట్ల హర్షం



నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రంలో బీసీ జనగణనపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం మూడు నెలల్లోగా ముగించండి ఆపై అమలు నివేదికను అందజేయండనడం పట్ల దీని వెనుక ఎంతోమంది బీసీ సంఘాల నాయకుల శ్రమ, పోరాటాల ఫలితం, రాష్ట్ర నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడం దానికి అనుకూలంగా తీర్పు రావడం పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై మూడు నెలల్లో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి మంగళవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వికాస్ కిషన్ రావు గవాలి వర్సెస్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సూచించిన విధానంపై అధ్యయనం నిర్వహించి అమలు నివేదికను సమర్పించాలని ఆదేశించింది.

రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న, ఎస్‌హెచ్‌ఓ గది, ఫిర్యాదుదారుల గది, పోలీస్ సిబంది విశ్రాంతి గదిని ఎస్పీ యోగేష్ గౌతం బుధవారం పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు, ఫినిషింగ్ వర్కు వేగవంతంగా, త్వరగా పూర్తిచేయాలని, పోలీస్ స్టేషన్లో ఉపయోగించే ఫర్నిచర్ ఇతర స్టేషనరీ నాణ్యమైనవి ఉపయోగించాలని అధికారులకు సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ప్రజలకు త్వరలో సమర్థవంతంగా సేవలు అందించడానికి ప్రారంభించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై రాముడు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కూడు లేదు.. గూడు లేదు

- వర్షానికి పూర్తిగా కూలిన ఇల్లు
- గ్రామంలో ఇల్లులేక రైతు వేదికలో తలదాచుకున్న వైనం
- మమ్మల్ని ఆదుకోండని బాధితుల వేడుకోలు



నవతెలంగాణ - నర్వ

గతవారం రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు నర్వ మండల పరిధి లోని ఉండే కోడ్ గ్రామానికి చెందిన లంకాల ధన్ రెడ్డి ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ధన్ రెడ్డి తోపాటు భార్య కుమారుడు, కోడలు మొత్తం నలుగురు కలిసి ఉన్నారు. ప్రస్తుతం గ్రామంలో వేరే ఇంట్లో ఉండాలన్న ఎవరికి కూడా అధనపు ఇండ్లు లేవు. పోనీ అద్దెకు ఉందామన్న ఇల్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. చివరకు ఏమి చేయాలో తెలియని పరిస్థితుల్లో ఇరుగుపొరుగు వారు పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చారు. ప్రస్తుతానికి వారిని గ్రామం లోని రైతు వేదికలో ఉండే విధంగా ఏర్పాట్లు చేసి ఆశ్రమం కల్పించారు. తక్షణమే వేరే దగ్గర ఇల్లు చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. పెన్షన్ రాకపోతే పూట గడవని పరిస్థితి వాళ్లది. వారు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. దయచేసి ఎవరైనా సాయం చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు గుర్తించి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతానికి ఉండడానికి ఇల్లు లేని పరిస్థితుల్లో రోడ్డున పడ్డామని తక్షణ సాయం చేయగల చేయాలని కోరుతున్నారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు కానీ ఆదుకోవాలని ఆకుటుంభ సభ్యులు వేసుకుంటున్నారు.



పాఠశాలను పరిశీలించిన శిక్షణ కలెక్టర్



నవతెలంగాణ - క్రిష్ణా

మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను నారాయణపేట శిక్షణ కలెక్టర్ గరీమ నరుల, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులకు పాఠలు బోధించడం కష్టంగా మారిందని విద్యార్థులు పాఠశాలకు రావాలంటే భయపడుతున్నారని చిన్నపాటి వర్షాలకు కూడా పాఠశాల భవనం నీరు కారుతోందని పైకప్పు పెచ్చులు ఊడుతున్నాయని పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు బుధవారం పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది కలగకుండగా పర్యాయమార్గంగా సమీపంలోని రైతు వేదికలో గాని లేదా ప్రభుత్వ భవనాలను చూసి అందులో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ ఉన్న పరిస్థితిని కలెక్టర్‌కు వివరించి కొత్త బిల్డింగ్ నిర్మాణమా లేదా మరమ్మత్తులు చేయించాల అనే విషయాలను పరిశీలించి త్వరలోనే చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పిల్లలకు దగ్గరలో ఉండే ప్రభుత్వ భవనాన్ని చూసి విద్యార్థులకు విద్య బోధనలకు ఎటువంటి ఆటంకం కలగకుండా విద్యార్థులకు పర్యాయంగా సర్దుబాటు చేయాలని జిహెచ్ఎం కిషోర్ కుమార్‌కు సూచించారు . ఈ సందర్భంగా కృష్ణ, క్లస్టర్ హెచ్ఎం కిషోర్ కుమార్, హెచ్ఎం థాయప్ప, ఉపాధ్యాయులు, సిఆర్పి అమీన్ రెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం

- జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి

నవ తెలంగాణ - క్రిష్ణా

త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలు తీరుతాయని ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ ధ్యేయమని నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్ధన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు డి.తిరుపతి అన్నారు. కృష్ణ మండల పరిధిలో బుధవారం పిఆర్టియు 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మండల పరిధిలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో, ఉద్యోగ నిర్వహణలో, ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ విషయాలు అడిగి తెలుసుకుని అతి త్వరలో జీఓ 317 వల్ల ఏర్పడ్డ స్థానికత అంశాలు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు పీఆర్టియూ సంఘ పరంగా జరుగుతున్న కృషి, పెండింగులో ఉన్న 4 డియర్నెస్ అలవెన్స్‌ల మంజూరు, కొత్త పీఆర్సిలో 50శాతం ఫిట్మెంట్ సాధించుకొనుటకు సంఘ పరంగా పెద్ద ఎత్తున నిరసనలకు పీఆర్టియూ సంఘం వెనుకాడదని పేర్కొన్నారు. ఈ సమస్యలన్ని సంఘం చూసుకుంటుందని ఉపాధ్యాయులంతా పాఠశాలలో చక్కగా పని చేసి విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మండల అధ్యక్షులు విరుపాక్షప్ప పాటిల్, ప్రధాన కార్యదర్శి దండు శేఖర్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు క్రియాశీల సభ్యత్వాలు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్ హై స్కూలు ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ విషయమై మరికల్ ప్రాధన కూడలి వద్ద బుధవారం రోజు విద్యార్థులు చక్కగా కోలాటం,ఆట పాటలు ఎంతో చక్కగా చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పీస్ ఏంజెల్ పాఠశాల కరస్పాండెంట్ కె.మల్లేష్, డైరెక్టర్ కె.తిరుపతయ్య, ప్రిన్సిపల్ రఘు జీవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో కుర్వ గేరి శ్రీ మల్లి కార్జున యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించు కుంటున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు వినాయకుని వద్ద నిర్వహించారు. రాత్రి సమయంలో వినాయకుని వద్ద మహిళలు, పిల్లలు, యువకులు భక్తిశ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించా రు. కార్యక్రమంలో మల్లికార్జున యువజన సంఘం కమిటీ అధ్యక్షుడు కస్పె నాగరాజు, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.







ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో గత కొంతకాలం నుండి అనారోగ్యంతో కిష్టమ్మ మంగళ వారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న యువకుడు సురగొని శివ గౌడ్ మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెబ్బేటి రాముడు, ప్రదీప్, బీసంమోని శివుడు, కావాలి రాముడు, కావాలి బాబు, పెబేట్టి రామకృష్ణ, పెబేట్టి సాయి, కురుమయ్య, యువకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

అధిక వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రాంరెడ్డి అన్నారు. గత 20 రోజులకు పైగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో పత్తి వరి జొన్న కంది 50శాతం పైగా దెబ్బతిన్నాయన్నారు. బుధవారం సీపీఐ(ఎం) బృదం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్ద జట్రం గ్రామంలో పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షాల కారణంగా పత్తి పంట 50 శాతం పైగా ఇప్పటికే దెబ్బతిన్నదని, ఎకరాకి రూ.30 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి తీవ్రంగా రైతాంగం నష్టపోవడం జరిగిందన్నారు. తమ దృష్టికి వచ్చిందన్నారు. వరి పంట అక్కడక్కడ భూమి కోతలకు గురై, మునకకు గురై నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) బృందం డిమాండ్ చేసింది. పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు శివప్ప గౌడ్, జోగు శంకర్, రైతులు బాసపురం రాజు, లిక్కి రాజు, కతలప్ప తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో 11 గేట్లు ఎత్తివేత

- ఐదు యూనిట్ల కొనసాగుతున్న విద్యుత్పత్తి
- జూరాలకు స్వల్పంగా తగ్గిన వరద నీరు



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర బుధవారం అధికారుల సమాచారం వరకు కర్ణాటక ప్రాంతంలో ఆలుమట్టి నారాయణపూర్ డ్యామ్ నుండి స్వల్పంగా వరదనీరు తగ్గడంతో జూరాలలో కూడా స్వల్పంగ తగ్గింది అదే తరుణంలో ఎగువ ప్రాంతం నుండి జూరాలకు వచ్చి చేరుతున్న వరద నీరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ప్రాంతం నుండి 1 లక్ష 16వేల క్యూసెక్కుల నీరు రాగా ప్రాజెక్టులో 11క్రస్ట్ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోనికి 78వేల 879 నీరు గేట్ల ద్వారా వదులుతున్నారు. 5 టీఎంసీల నీటిమట్టం ఉన్నట్లు జల విద్యుత్ కేంద్రం ద్వారా ఐదు యూనిట్లలో 32వేల 352 క్యూసెక్కుల నీటిని కరెంటు ఉత్పత్తికి వాడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి 317.860 నీటిమట్టం ఉన్నట్టు అధికారులు తెలిపారు బీమా లిఫ్ట్ వన్ 650 లెఫ్ట్ కెనాల్కు 735 రైటు కెనాల్లకు 170క్యూసెక్కుల వదులుతున్నారు ప్రాజెక్టు మొత్తం మీద శ్రీశైలం జలాశయంలోనికి కాలువలకు 1 లక్షల 12 వేల 860 క్యూసెక్కుల నీరును దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

కొనసాగుతున్న.. గణనాథుల మజ్జనోత్సవం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల కేంద్రం లో, పరిసర గ్రామాలలోని గణనా థుల నిమజ్జనోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. వినాయక మండపాల వద్ద గణనాథులకు ప్రత్యేక పూజలు, అన్న దానం నిర్వహించారు. లడ్డు వేలం పాటలు నిర్వహించారు. అనంతరం మండల పురవీధుల గుండా శోభా యాత్ర సందర్భంగా విద్యార్థులు భక్తులు, కోలాటం, నృత్యాలు చేస్తూ స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు గణపతి యువజన సంఘాల నాయకులు మహిళా భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయడం ఏమనగా నాక్లయింట్ Onteddu Balaswamy S/o muthyal గారికి సంబంధించిన ప్లాట్ నెంబరు 57, సర్వే నెంబర్ 1666 కోస్గి గ్రామ పంచాయతీ మండలం కోస్గికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్లు 2129/2014 Document Date 09-Oct-2014 మరియు 323/2001Documetn Date 09-Feb-2001 రెండింటి SRO Kodangal onteddu Balaswamy తన ఇంటి నుండి కోస్గి Bus stand వెళ్తాండగా పడిపోయినాయి.వాటి గురించి నాక్లైంయిట్ ఎంత వెతికినా దొరకలేదు. అందుకుగాను నాక్లైంయిట్ శ్రీ onteddu Balaswamy కోస్గి టౌన్ పోలీస్ Statiaion కంప్లైంట్ ఇవ్వగా పోలీస్ వారు 05-Sep-2024వ రోజు Missing/Lost Documents సర్టిఫికేట్ జారి చేసినారు.సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికినట్లయితే నా ఆఫీసు అడ్రస్‌లో ఇవ్వగలరు.

ఇట్లు
P.VEE RA REDDY
M.Com.LL.,B
ADVOCATE
H.No.7-5-227/1,
Laxminagar Colony
Road No.4
Mahabubnagar T.S.
pin Code 509002

సొంత భవనం నిర్మించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రానికి సమీపంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అర్బన్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎర్రవల్లి లో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రస్తుతం జిల్లా కేంద్రనికి సమీపంలోని మహిళా సమాఖ్య కార్యాలయానికి తరలించారని ఇందులో మొత్తం 120 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. గతంలోనే పాఠశాల భవన నిర్మాణానికి ప్రత్యేక స్థలానికి కేటాయించి నిధులు కూడా మంజూరు చేశారని, భవన నిర్మాణాన్ని చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు.వీరికి సొంత భవనం లేకపోవడంతో కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రెండే బాత్రూం లు ఉండగా వాటికి కూడా వాటర్ సప్లై లేకపోవడం వల్ల విద్యార్థులు బయట నుంచి నీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే అపరిశుభ్ర వాతావరణం ముళ్లకంపల కారణంగా విద్యార్థులను పాము కరిచిందని, విద్యార్థుల ప్రాణాలను ఫణంగా పెట్టవద్దని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం భవనాన్ని పరిశీలించిన ఇప్పటివరకు ఎందుకు నూతన భవన నిర్మాణానికి ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. అపరిశుభ్ర వాతావరణంతో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఒక కుకింగ్ పోస్ట్ ఖాళీగా ఉందని సైన్స్‌కు సంబంధించిన టీచరు లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా సైన్స్‌ను బోధించడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న పాత మహిళా సమాఖ్య భవనం కూడా శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఉత్తమ ఫలితాలు ఏ విధంగా సాధ్యమని ప్రశ్నించారు. వెంటనే ఆర్బన్ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని ,10 వరకు అప్ గ్రేడ్ చేయాలని ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బందిని వెంటనే నియమించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు జాన్ నరేంద్ర , ప్రకాష్ , చరణ్ , కిషోర్ , బాలాజీ, నరేంద్ర , బాబా తదితరులు పాల్గొన్నారు.

అమరవాయి ఆణిముత్యం ఎస్.రుబిక

- అమరవాయి గ్రామస్తుల హర్షం



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎస్.గోకారన్నసువార్తమ్మ దంపతుల తనయురాలు ఎస్.రుబిక జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐకార్ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగంలో జాతీయ స్థాయిలో 383 ర్యాంక్ సాధించగా, కేటగిరి విభాగంలో 48 ర్యాంక్ (2024 - 2025) అకాడమిక్ సంవత్సరం) సాధించింది. జాతీయ స్థాయిలో అగ్రికల్చర్ విభాగంలో అతున్నత ఫలితాన్ని సాధించిన ఎస్.రుబికతో పాటు తల్లిదండ్రులు గోకరన్నసువార్తమ్మ గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా వారు కన్న కలలను తీరుస్తూ, అగ్రికల్చర్ విభాగంలో గొప్ప ఆఫీసర్‌గా ఉద్యోగం పొంది తమలాంటి పేదరికంలో ఉన్న రైతులకు వ్యవసాయ పరంగా మెళకువలు, సూచనలు అందిస్తూ, రైతన్న కుటుంబాలలో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యం అని అన్నారు. విద్యాపరంగా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి గొప్ప స్థాయిలో నిలవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని పెద్దతడ గ్రామంలో తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు బుధవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓ అర్షద్దీన్ ఆదేశాల మేరకు.. బాల కార్మిక వ్యవస్థ, సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం, పచ్చదనం మిగతా దానిపై ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలంటే ఇంటి పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని , పొడి చెత్త తడి చెత్త ను వేరుగా ఉంచి ప్రతి రోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు ఇచ్చే విధంగా చూసుకోవాలని కళాకారుల బృందం సూచించారు. ఈ కార్యక్రమంలో రేలారే ప్రసాద్, రాహుల్, హజ్రత్, భూపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్జారం గ్రామానికి చెందిన బుడ్డమ్మ భర్త జయన్నకి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.9వేల చెక్కును గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి , తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు నవీన్ రెడ్డి, రామాంజనేయులు లక్ష్మన్న దౌలన్న, మోబిన్ ,వెంకటేష్, బాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

నవతెలంగాణ - ఉండవల్లి

మండలంలోని బైరాపురం గ్రామపంచాయతీలో మండల అభివృద్ధి అధికారి తిప్పన్న రికార్డులను పరిశీలించారు. బుధవారం మండలంలోని గ్రామ పంచాయతీని పరిశీలించారు. అక్కడ పరిసరాలు పరిశుభ్రత చెత్త సేకరణ గ్రామ సమస్యలు తెలుసుకునేందుకు ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని పర్యవేక్షణ చేశారు. గ్రామపంచాయతీ నిధులను నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మావతి, స్థానికులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ - ధరూర్ /గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా, కేటీదొడ్డి మండలం, ఇర్కిచెడు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదానం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులును శాలువా, గజమాలతో సత్కరించారు. అలాగే గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సప్పర్ నాగేలి జంబన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు 300 మంది పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రఘు , జగదీష్, ఈశ్వర్, ముదిరాజ్‌సంఘం గ్రామ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



కులాంతర వివాహ జంటలకు ప్రోత్సాహకం అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రోత్సాహకం అందజేశారు. గద్వాల నియోజకవర్గం గట్టు మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన శిల్ప భర్త రమేష్‌కి ప్రభుత్వం తరపున రూ.3.5లక్షల చెక్కు, గద్వాల మం డలం బీరెల్లి గ్రామానికి చెందిన తెలుగు కవిత భర్త అజయ్ కుమార్‌కి ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రూ.3.5 లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జీ .వేణుగోపాలు, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు రాజు, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, నీలేశ్వర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న కొత్త గణేష్, కిరణ్ , పూడూరు చిన్నయ్య, అధికారులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులను ఆదుకుంటాం

- కలెక్టర్ బీ.ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ ధరూర్/గట్టు

ముంపు బాధితులకు పరిహారం అందజేయనున్నట్లు కలెక్టర్ బీ. ఎం. సంతోష్ , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శాసన సభ్యులుతో కలిసి కలెక్టర్ ముంపునకు గురైన గట్టు మండలం, చిన్నోనిపల్లి గ్రామాన్ని , ధరూర్ మండలం నాగర్ దొడ్డి గ్రామాలను సందర్శించారు. జిల్లాలో గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షానికి ముంపుకు గురైన చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో వారు మాట్లాడుతూ ముంపున కు గురైన 250 మందికి 16,500/- చొప్పున నష్టపరిహారం వారం రోజులలో అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. నిర్వాసితులందరూ ఆర్ ఆర్ సెంటర్ కు వెంటనే షిఫ్ట్ కావాలని సూచించారు. ఇట్టి పునరావాస కేంద్రంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని రెండు నెలలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. రోడ్లు, త్రాగునీరు, విద్యుత్తు తదితర సదుపాయాలను రెండు రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పునరావాస కేంద్రంలో కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి డబ్బులు విడుదల చేసి అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పునరావస కేంద్రంలో అందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటుతో పాటు హెల్త్ క్యాంపులు నిర్వహించి అందరికీ మెరుగైన చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలను ఇంటింటికీ తిరిగి కలెక్టర్ పరిశీలించారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామంలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం తరపున అన్ని చర్యలు చేపడతామన్నారు. నాగర్ దొడ్డి గ్రామంలో ఆర్ ఆర్ సెంటర్ ను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గద్వాల శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం గ్రామస్తులు త్యాగం చేయాల్సి ఉంటుందని, రాబోవు రోజులలో ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించి పాలమూరు జిల్లాలో వలసలు నివారించి ఇతర రాష్ట్రాల నుంచి మన జిల్లాకు పనులకు వచ్చే విధం గా అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. చిన్నోనిపల్లి ప్రాజెక్టు పనులు గతంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నిలిచిపోయిందని, ముంపునకు గురైన కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వ్యవసాయంపై ఆధారపడిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తరపున ఆదుకోవడం జరుగుతుందన్నారు. వచ్చే ఆరు నెలలలో

రావలసిన అన్ని ఫలాలు, ఇండ్లు, షిఫ్టింగ్ చార్జీలతో పాటు ఆర్థిక సాయం ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఆర్ ఆర్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెంద కూడదని, అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఈ ఈ రహీముద్దీన్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ భాస్కర్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ సరితారాణి, ఎంపీ డీవో చెన్నయ్య, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- సీనియర్ సివిల్ జడ్జీ గంట కవితాదేవి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జీ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి సందర్శించారు. పాఠశాలలోని పరిస్థితులు బాగా లేవని తమ దృష్టికి రావడంతో పాఠశాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అన్ని తరగతి గదులను, వంటశాలను, పరిసర ప్రాం తాల ను, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్య లను పరిశీలించారు. పాఠశాలలో పాముల భయం, తాగు నీరు, పారిశుద్యం, మరుగు దొడ్లు, తరగతి గదుల కొరత, కిటికీలకు మెష్‌లు పడుకోవడానికి వసతులు లేవని, తెలుగు, హిందీ, పీ.ఈటీ ఉపా ద్యాయులు. ఎ.ఎన్.ఎం. లేరని విద్యార్థులు తమ సమస్యలను న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాల పరిస్థితులను బాగు చేసే ందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాములు , తదితర సమస్యలు ఎక్కువగా ఉండటంతో, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, పాఠశాల వాతావరణం మెరుగు పరచ డంలో అన్ని చర్యలూ చేపట్టాలని, త్వరలోనే పాఠ శాలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. విద్యార్థులు భయపడకుండా ఉన్నతంగా చదువుకోవాలని ప్రోత్స హించారు. ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ శేషన్న, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కిషోర్ బాలికలకు అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

14 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికలకు ఆరోగ్యం, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సీడీపీఓలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వైద్య శాఖ, సఖి సెంటర్ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేసి గ్రామాలలోని కిశోర బాలికలకు చదువు పట్ల ఆసక్తి కల్పించాలని, ఉన్నత చదువులకు ప్రోత్స హించాలని, బాల్య వివా హాలను అరికట్టే విధంగా, సామాజికంగా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి చైతన్యవంతులు చేయాలన్నారు. ఇందుకుగాను గ్రామాలలో కిషోర్ బాలికల సం ఘాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి ట్రైనర్ లచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీ డబ్ల్యు ఓ సుధారాణి, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, అడిషనల్ డీఆర్డీఓనరసింహులు, వివిధశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి



నవతెలంగాణ - మల్దకల్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి అన్నారు. బుధవారం జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి 50శాతం వారికి వెరిఫికేషన్ పూర్తయింది. త్వరగా గ్రామాల్లో, పట్టణాల్లో 50శాతం దరఖాస్తు చేసుకున్న వారికి వెరిఫికేషన్ పూర్తి చేసి లేటర్లు లబ్ధిదారులకు ఇవ్వా లని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులు అప్లికేషన్లు మున్సిపాలిటీ ద్వారా గ్రామ పంచాయతీ సెక్రెటరీ ద్వారా విచారణ చేయించాలని, ఒక వ్యక్తికి పలు సెంటర్ల ద్వారా ఫోన్ చేస్తున్నారని ఒక వ్యక్తికి ఒక సెంటర్కు మాత్రమే అలర్ట్ చేయాలని జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రయోజనాలను పొందేందుకు రుణ గ్రహితలకు డిజిటల్ ఐడీ పీఎం విశ్వకర్మ డిజిటల్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ కాలంలో రుణ గ్రహితలకు పథకంకు సంభవించిన రూ. 15,000 వరకు టూల్ కిట్ ప్రోత్సహకం అందిస్తుందని అన్నారు. వృత్తి శిక్షణ కేంద్రంలో 7 రోజుల ప్రాథమిక శిక్షణ పూర్తయిన తర్వాత రోజుకు రూ.500 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. లక్ష రూపాయలు లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికీ 30 వేలు, సగం వడ్డీ మరియు ట్రైనింగ్ ఖర్చు, టూల్ కిట్టు రూ.15 వేలు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. 18 రకాల చేతివృత్తులు కార్పెంటర్, కమ్మరి, గోల్డ్ స్మిత్, కుమ్మరి, మేస్త్రీలు, చాప ,చీపుర్లు తదితర పనిచేసే వారికి ఈ పథకం వర్తిస్తుందని , మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2029 కల్లా దేశాన్ని మూడవ స్థానంలో నిలపాలని, అలాగే 2047వ సంవత్సరానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుందని , అందుకే దేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, బీజేపీ సీనియర్ నాయకులు రజక నర్సింహులు, సంజీవ్ భరద్వాజ్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, ఓబీసీ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ - ధరూర్

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ధరూర్ మండలంలోని మిర్జాపురం గ్రామానికి చెందిన రితిక్ అభిమాన్యురెడ్డి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వచ్చే నెలలో స్టేట్ లెవెల్ స్కేటింగ్ పోటీలు హైదరాబాదులో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత నెల 8, 9 తేదీలలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్కేటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా తరపున పాల్గొన్న రితిక్ అభిమాన్యురెడ్డి అండర్-10 లోని మూడు విభా గాలలో ఒక గోల్డ్ రెండు సిల్వర్ మెడల్స్ సాధించి స్టేట్ లెవల్‌కు అర్హత సాధించారని , రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలిపారు. వచ్చే నెలలో జరిగే స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరపున స్కేటింగ్ పోటీలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వాసులు అభిమన్యరెడ్డిని అభినందించారు.

శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ - ఉండవల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో కింద కొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించి తెలంగాణ రాష్ట్రంలోని నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశారని, ప్రత్యేక రాష్ట్రంలోనైనా ముంపు బాధితులకు న్యాయం చేయాలని నిర్వాసితులు జ్యోతిరావు పూలే ప్రగతి భవనంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, ఉన్నతాధికారి దివ్యరాణికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం ముంపు బాధితులకు ఇప్పటివరకు ఉద్యోగులు కల్పిస్తూ ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలోని శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగాలు ఇవ్వడంలో తీవ్ర అన్యాయం జరిగిందని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. 41 సంవత్సరాల నుంచి బాధితులను పట్టించు కోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ముంపు బాధి తులకు ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల ముందు పెబ్బే రులో హామీ ఇచ్చారన్నారు. నిరీక్షణతో ఎదురు చూస్తు న్నామని శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యో గాలు కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను కలిసిన ముంపు బాధితులు..

హైదరాబాదులో అల్లంపూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను శ్రీశైలం ముంపు బాధితులు కలిసి తమకు ఉద్యోగాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. వీలైనంత త్వరలో ఆయా నియోజవర్గాల్లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు.

ఉద్యోగాలు వచ్చేవరకు పోరాడుతాం..

41 సంవత్సరాలు నిరీక్షణతో పోరాటం చేస్తూనే ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధితులకు ఉద్యోగాలు కల్పించుకొని తెలంగాణ రాష్ట్ర ముంపు బాధితులకు తీవ్ర అన్యాయం చేశారని బాధితులు విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయా మంత్రివర్యులు బాధితులపై ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా అందరికీ వెలుగునిస్తూ ముంపు బాధితులు మాత్రం చీకట్లో ముద్దాయి పోతున్నారని విమర్శించారు. శ్రీశైల ముంపు బాధితుడు రంగముని మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి నిరీక్షణతో ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో బాధితులకు ఉద్యోగం అవకాశాలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పేరు సిరస్థాయిగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలని బాధితులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి కొంత మంది ఉద్యోగ అవకాశాలు కల్పించి మిగతా వారిని గత ప్రభుత్వాలు పట్టించు కోక పోవడం లేదని. మళ్లి కాంగ్రెస్ ప్రభుత్వంలో బాధి తులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీశైలం ముంపు బాధితులు కొల్లా పూర్ నాగర్ కర్నూలు వనపర్తి అల్లంపూర్ నియోజకవర్గం లోని దాదాపు 500 మంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడికటి ఆశన్న అనారోగ్యం బాధపడుతు వైద్యసేవల నిమిత్తం ఇంటి వచ్చిన విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, కొంకల గోకారన్న, అమరావాయి కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డీ.ఆర్.శ్రీధర్, కుర్వ శ్రీను, అచ్చన్న గౌడ్, మెకానిక్ గోవింద్, పాపిరెడ్డి, మ్యడం రామకృష్ణ, వెంకటన్న, కర్రెన్న, వడ్డె గోపాల్, కృష్ణారెడ్డి, బ్రహ్మయ్య, ఆటో తిమ్మప్ప, రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ - గట్టు

మండలంలోని వివిధ గ్రామాలలో గణేష్ వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను బుధవారం నిమజ్జనం చేశారు. ప్రత్యేకంగా ఐదు రోజులు ఉదయం సాయంత్రం పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఐదవ రోజు పూజలు ముగించుకొని మధ్యాహ్నం అన్నదానం చేసి అనంతరం జై బోలో గణేష్ మహరాజ్ అంటూ నినదిస్తూ నిమజ్జనం చేశారు.